# జీవితరేఖ

విశ్వనాథశాస్త్రి పరుగు పరుగున స్టేషన్ చేరుకొని ఇంకా మెయిలు రాలేదని తెలిసికొన్నాక తాపీగా టిక్కెట్టు కొని క్రిక్కిరిసి ఉన్న ప్లాట్‌ఫారమ్ చేరుకున్నాడు. శాస్త్రి నలభై ఏండ్ల వాడైనా ముఖం ముడతలు పడింది. ముక్కు మీదకు వాలే కళ్ళజోడాతనిని మరింత ముసలి వాణ్ణి చేసింది. అతనికి చిన్నప్పటినుండి హస్తసాముద్రిక మంటే చాలా ప్రీతి. దాని మీద చాలా పుస్తకాలు చదివేడు. కొందరి వద్ద శిష్యరికం చేశాడు. ఎలాగయితేనేం, ఇప్పుడు చాలా నమ్మకముగా చెప్పేవాడని పేరు పొందాడు. శాస్త్రి తన హస్తము చూసుకొని తన జీవితరేఖ చాలా పొడవుగా వున్నందుకు చాలా ఆనందించేవాడు.

అంతకు ముందురోజునే శేట్ గారివద్ద నుండి కబురు రాగా అతనింటికి వెళ్ళాడు. శేట్ గారు తోటలో కూర్చుని ఉన్నారు. శాస్త్రి అతని ప్రక్కనే కూర్చుని శేట్ అరచేయి పరిశీలనగా చూసి "మీరు చిన్నతనంలో రెండుసార్లు జబ్బుపడ్డారు" అన్నాడు.

"అవును. నిజమే!" నన్నట్లు శేట్ తల వూపేడు. శాస్త్రి మరింత పరిశీలనగా చూస్తూ "మీరిప్పుడు సుఖంగానే జీవిస్తున్నారు" అన్నాడు. శేట్ చిరునవ్వు నవ్వుతూ తలవూపేడు. "కొద్దికాలంలోనే మీరు ప్రయాణం చేస్తారు" అన్నాడు శాస్త్రి. శేట్ శాస్త్రి ప్రతిభ కాశ్చర్యపోతూ తాను కలకత్తా వెళ్తున్నానని చెప్పాడు. అతని చేతినే చూస్తున్న శాస్త్రి కొంచెము గాభరాతో "మీ వయస్సెంత?" అని అడిగాడు.

"నిన్నటితో ఏభై నిండాయి" అన్నాడు శేట్.

శాస్త్రి కొంచెము తమాయించుకొని మాట మార్చేశాడు.

టిక్కెట్టు బొడ్డున పెట్టుకొని రైలు రాకకై ఎదురుచూస్తున్న శాస్త్రికి నిన్నటి ఈ ప్రసంగం మనస్సులో మెదుల్తోంది.

రైలువచ్చి ఆగింది. ముందు కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉండవచ్చునని శాస్త్రి ముందుకు వెళ్లాడు. ఇంజన్‌కు తర్వాత బోగీలో ఒక ఫస్టుక్లాసు కంపార్ట్‌మెంటు, రెండు ఇంటర్ క్లాసులు, ఒక మూడవ తరగతి కంపార్టుమెంటు ఉన్నాయి. ఫస్టుక్లాసు కంపార్ట్‌మెంట్లో శేట్ గారి నౌకరు బెర్త్ మీద బెడ్ పరుస్తున్నాడు. శేట్ గారు పెట్టె తీస్తున్నాడు. శాస్త్రి వారి నొక క్షణంపాటు చూసి మూడవతరగతి పెట్లోకి వెళ్లి కూర్చున్నాడు. అదికూడా క్రిక్కిరిసి ఉంది. "8 జనులు కూర్చుండేది" అని వ్రాసిఉన్న దాన్లో 12 మంది ఉన్నారు. నేలమీదనున్న పెట్టెమీద స్థూలకాయురాలైన ఒకామె కూర్చునిఉంది. ఆమె ప్రక్కనే శాస్త్రి కూర్చున్నాడు. ఒక మూలొక వృద్ధుడు ముడుచుకొని కూర్చున్నాడు. అతని ప్రక్క శాస్త్రికి చేరువగా ఒక విద్యార్థి కళ్ళజోడు పెట్టుకొని ఏదో చదువుకొంటున్నాడు. రెండవ బల్లమీద

శ్రీ అంగర
పాండురంగారావు

ఒక గడ్డంతాత కూర్చున్నాడు. మిగిలిన వారిని లావాటి స్త్రీవీపు మూసివేసింది. బయట చాల వేడిగా నున్నప్పటికి చెమట పట్టి ఉన్న మూలాన రైలు కదలికకు గాలి తగిలి చల్లగా ఉంది. గాలితోబాటు బొగ్గ కణాలు, పొగా పెట్లోకి ప్రవేశించాయి. శేట్ గారి విషయం జ్ఞప్తికి వచ్చింది శాస్త్రికి. తన ప్రక్క పెట్లో గిరగిర తిరిగే పంకాక్రింద హాయిగా పడుకొనిఉంటాడు. ఈ చిన్న పెట్లో 18 గ్గురు క్రిక్కిరిసి కూర్చుంటే, అంతపెద్ద పెట్లో అతనొక్కడు పడుకొని ఉంటాడు! శాస్త్రి తన అరచేయి చూసుకొని సంతృప్తిపడ్డాడు. తన జీవితరేఖ సుదీర్ఘంగా ఉంది. అయితే నిన్న చూసిన శేట్ గారి జీవితరేఖ సుమారు 50 ఏళ్ళు జీవిస్తాడని సూచిస్తుంది! కాని శేట్ తనకు ఏభైనిండా యంటున్నాడు. కాబట్టి శేట్‌కు ఇవాళో, రేపో మృత్యువు తప్పదన్నమాట! అది విధివిహితము, జరిగి తీరవలసిందే. అందుచేతనే శాస్త్రి అతని ఆయుర్దాయం నిండిందని చెప్పలేదు. అది నిజంగా చెప్పివుంటే అతడు మెచ్చుకొని వుండడు, యితరులకు చెపితే వారు తన్ను దూషిస్తారు. అతనికి చెప్పకపోవడమే మంచిదయినదని శాస్త్రి నిర్ధారించుకొన్నాడు.

కొంతసేపు శాస్త్రి కునికిపాట్లు పడ్డాడు. రైలొక స్టేషన్లో ఆగడంతో తూలి మెలకువ వచ్చింది. తన కళ్ళయెదుట ఒక లేత హస్తముయొక్క అరచేయి తెరచిఉంది! లావాటిస్త్రీ ఒడిలో నిద్రబోతున్న చిన్న పిల్లవాడి చెయ్యి అది. శాస్త్రి ఆ చేతిలోని జీవితరేఖ చూసి ఆశ్చర్యపోయేడు. అది ప్రారంభమయి, ఆగిపోయింది. అంటే చిన్నవయస్సులోనే ఆ బాలుని ఆయుర్దాయం పూర్తవుతుందన్నమాట. తర్వాత స్టేషన్‌లో విద్యార్థిప్రక్క ఒకడు దిగిపోవడంతో శాస్త్రి అక్కడికి వెళ్లి కూర్చున్నాడు. చిన్నపిల్లవాడి చేయి శాస్త్రి దీక్షగా చూడడం గమనించిన ఆ విద్యార్థి శాస్త్రిని తన చేయి చూడమని అందించాడు. "మీ జీవితరేఖ పొడవుగానే వుంది. ప్రస్తుతం మీ వయస్సు పద్దెనిమిది సంవత్సరాలుండవచ్చు" అన్నాడు శాస్త్రి.

విద్యార్థి నవ్వు మొహంతో "మీరు సరిగ్గా చెప్పారు. నిన్నటితో నాకు పద్దెనిమిది పూర్తయాయి" అన్నాడు. దాంతర్వాత వారిద్దరు హస్తసాముద్రికం గురించి గట్టిగా మాట్లాడ్డంతో ఎదురుగానున్నాయన తన చేయి చూడమన్నాడు. శాస్త్రి అతని చేయి చూశాడు. అతని జీవితరేఖ అతని ప్రస్తుత వయస్సుతోనే ఆఖరయింది! అతని ప్రక్కనున్న మరి యిద్దరి చేతులు చూశాడు. అవీ అంతే! వారి జీవితరేఖలు ఆ రోజుతో ఆఖరు. ఆ కంపార్ట్‌మెంట్లో 18 గ్గురున్నారు. శాస్త్రి అందరి చేతులూ చూసేడు. 12ఏళ్ళ ఒక కుర్రవాడి జీవితరేఖ తప్ప మిగిలిన వారందరి జీవితరేఖలు ఆ రోజుతో ఆగిపోయాయి. అయితే శాస్త్రి ఈవిషయం ఎవరితోనూ చెప్పలేదు. ఆ కుర్రవాడు హాల్వార్ వరకు వెళ్తున్నాడని శాస్త్రి అతనిని అడిగి తెల్సుకొన్నాడు. అయితే కళ్ళజోడు పెట్టుకొన్న విద్యార్థి



"కొద్దికాలంలోనే మీరు ప్రయాణంచేస్తారు" అన్నాడు శాస్త్రి.

జీవితరేఖ చాల పొడవుగా వుంది. అతన్నడిగి శాస్త్రి అతని పేరు రాజగోపాలరావని తెల్సుకొన్నాడు.

కొంతసేపటికి మసకమసకగా చీకటి ఆవరించింది. ఎవరి ధోరణిలో వారున్నారు. గడ్డంతాత తూర్పుయాసతో ప్రక్కనున్న వానితో మాట్లాడుతున్నాడు. లావాటిస్త్రీ ఒళ్లో ఇద్దరు పిల్లల్ని పెట్టుకొని జోగుతోంది. రాజగోపాలరావు శాస్త్రివంక తిరిగి "నా జీవితరేఖ పొడవుగా ఉందన్నారు. నేను చాలాకాలం బ్రతుకుతానన్నమాట" అన్నాడు. "అవునంతే. 70, 80 ఏళ్లు బ్రతుకుతావు" అన్నాడు శాస్త్రి. "నాకు బ్రతకాలని లేదండి" అన్నాడు రావు నిరాశాపూరితమైన నవ్వుతో. శాస్త్రి నవ్వుకొన్నాడు. "నీవు కావాలంటే చావగలవా? నీకు బ్రహ్మ ఎంత రాసిపెడితే అంతే" అని మనసులో అనుకొన్నాడు.

శాస్త్రి ఆలోచనలో పడ్డాడు. ఆ పెట్టెలోనున్న పదముగ్గురిలోను రావు, హాల్వార్ వెళుతున్న కుర్రవాడు, తాను, తప్పితే మిగిలినవారెవ్వరు ముసలితనంవరకు బ్రతకరు. మిగిలిన పదిమంది జీవితరేఖలు శేట్ రేఖలాగే హఠాత్తుగా తెగిపోయాయి. అన్నట్టు శేట్‌గూడా ఆ రైలులోనే ప్రయాణం చేస్తున్నాడు. శాస్త్రి ఆ విషయమే మర్చిపోయాడు. శాస్త్రి గుండెల్లో రాయిపడినట్లయింది. ఆ రైలులో వీరిలాగే వందలకొలది జనుల జీవితరేఖలు ఆరోజుతో ఆఖరయి వుండవచ్చు! శేట్ కలకత్తా వెళ్ళుతున్నాడు. శాస్త్రి, రావుకూడా అక్కడికే. పొడుగైన జీవితరేఖగల కుర్రవాడు హాల్వార్ వెళ్ళుతున్నాడు. తల్లి ఒడిలో కూర్చున్న పిల్లలు, తల్లి గుల్బర్గ వెళ్ళుతున్నారు. మిగిలిన వారందరూ కలకత్తాకే. చీకటిపడింది. తర్వాత స్టేషన్ హాల్వార్. అక్కడ ఆ కుర్రవాడు దిగి క్షేమంగా ఇంటికి పోతాడు. అందుచేత హాల్వార్ దాటినతర్వాత రైలుప్రమాదము జరుగుతుందన్నమాట! తల్లి, పిల్లలు గుల్బర్గ వెళ్ళుతున్నారు కాబట్టి గుల్బర్గ చేరకముందే ప్రమాదం సంభవించాలి. అందుచేత హాల్వార్, గుల్బర్గలమధ్యయాక్సిడెంట్ సంభవిస్తుందన్నమాట!

శాస్త్రి మనస్సు స్వాధీన పర్చుకొన్నాడు. హాల్వార్ చేరడానికింకా పదిహేను నిమిషాల వ్యవధిఉంది కాబట్టి అక్కడివరకూ అందరు క్షేమంగా ఉంటారు. రైలుప్రమాదం జరుగుతుందనే భయంకరమైన తనకుముందే తెలుసునన్న భయం ఎక్కువయింది శాస్త్రికి. తన జీవితానికే ప్రమాదమూ లేదని శాస్త్రి సంతృప్తిపడ్డాడు. ఎదురుగా రాజగోపాలరావు జోగుతున్నాడు. ఎదురుగా పెద్దప్రమాదము సంభవించుతుంటే నిశ్చింతగా నిద్రపోతాడేమో అనిపించింది శాస్త్రికి. అయినా ప్రమాదం జరుగుతుందని అతనికి తెలియ

# జీవితరేఖ

డుగా! శాస్త్రికి మరొక భయం పట్టుకొంది. ప్రమాదంలో చనిపోవక పోవచ్చు గాని గాయపడవచ్చుగదా. రైలు ప్రమాదాల్లో చాలా మంది కాళ్లు విరిగి, చేతులు విరిగి శరీరమంతా గాయాలు తగుల్తాయి గాని మరణించరు. తన గతీ అంతే నేమో నని శాస్త్రి లవరపడ్డాడు.

శాస్త్రి చెమటపట్టిన నుదుటిని తుడుచుకొన్నాడు. హాల్వార్‌లో దిగి పోదామా అనుకొన్నాడు. తన జీవితరేఖ పొడవుగా నుండడమే గాక ఎక్కడా ప్రమాదం సంభవిస్తుందన్న సూచన లేదు. రాజగోపాలరావు రేఖకూడా అలాగే ఉంది. శాస్త్రి ఆలోచనలో పడి కొట్టుకుంటుండగానె రైలు వేగము తగ్గించి లైట్లతో నిండి ఉన్న హాల్వార్ ప్లాట్‌ఫారమ్ చేరింది. ఊపుతో రైలు ఆగే సరికి హాల్వార్ దిగిపోతానన్న కుర్రవాడు సంచి భుజాన వేసికొని దిగిపోయాడు. శాస్త్రి కూడా యాదాలాపంగా రైలు దిగాడు. మళ్ళీ రైలు ఎక్కడమా, వద్దా అన్న సందిగ్ధావస్థలో పడ్డాడు శాస్త్రి. భయం అతన్ని రైలు ఎక్కనివ్వడం లేదు. బుద్ధి మాత్రం "నీకేం ప్రమాదం లేదు. ఎక్కు" మంటుంది. కాని శాస్త్రి ఎక్కడానికి సంకోచిస్తున్నాడు. ఒళ్లంతా చెమట పట్టేసింది. ప్లాట్ ఫారమ్ మీదే చతికిలబడ్డాడు. గార్డు ఈలవూదాడు శాస్త్రి కంగారుగా లేచాడు. పచ్చనిదీపం అటూ ఇటూ (శాస్త్రి మనస్సులాగే) ఊగుతూంది. రైలు కదులుతుండగా గుమ్మంవద్ద నున్న ఇనుప చువ్వ పట్టుకొని రెండడుగులు వేశాడు కాని వదిలేసి ప్లాట్‌ఫారమ్‌మీదే కూలి పోయేడు. మృత్యు దేవతకి అప్పగించడానికి తనతోటి ప్రయాణీకులను చేతులారా సాగనంపాడు. ఎవరో వచ్చి తన్ను తట్టిలేపేవరకు లేవ లేదు. ఒక కప్పుటీ త్రాగి స్టేషన్‌లోనే ఒక బెంచీమీద పడుకున్నాడు. టైము రాత్రి పదకొండుగంట లయింది. ఇంకొక గంటలో ఘోరమైన వార్త వింటాడు. శాస్త్రి ఆలోచనలో ఉండగానే మరొక రైలు వచ్చింది. ప్రయాణీకులంతా సందడిగా ప్లాట్‌ఫారం మీద తిరిగారు. రైలువెళ్లిపోయింది. ప్లాట్‌ఫారమ్‌మీద సందడి తగ్గింది.

బాగా తెల్లవారిన తర్వాతగాని శాస్త్రికి మెలకువ రాలేదు. స్టేషన్ మాష్టరు ఆఫీసు వద్ద చాలాసందడిగా ఉంది. శాస్త్రి అక్కడికి వెళ్ళాడు. గదంతా జనంతో నిండి పోయింది. ఒక యువకుడు స్టేషన్‌మాష్టరు దగ్గరికెళ్లి "మూడు నిమిషాలంటే మూడు నిమిషాలు ఫోన్‌లో మాట్లాడ నివ్వండి. నేను జర్నలిస్టును" అని బ్రతిమాలుకొంటున్నాడు. స్టేషన్ మాస్టరు అనుమతిమీద అతడు ఫోన్‌దగ్గరకు వెళ్లాడు. శాస్త్రి ఫోన్ దగ్గరికి వెళ్లి అతనేమి వ్రాసుకుంటున్నాడో చూస్తూ నుంచున్నాడు.

"అప్ గూడ్స్‌తో గుద్దుకొంది. రెండు ఇంజనులు తిరగబడి పోయినవి. మొదటి రెండుబోగీలు తుక్కు తుక్కయి పోయాయి. మూడవది, నాల్గవది పట్టాలు

## హర! హర! మహాదేవ్!

పోకాకు అనే ఆంగ్లేయ పండితుడు యీ క్రింది విధంగా *Theogony of the Hindus* (హిందువుల దేవతా గణము) అనే గ్రంథంలో యిలా వ్రాశారు.

'శర్మ' శబ్దము "జర్మ" గాను, "జర్మ" శబ్దము "జర్మన్" గాను మారి పోయింది,

"మను" లేక "మనువు" అనువాడు ఆర్యులకు ఆది పురుషుడైనట్లే, అయిరోపా లోని ట్యూటను జాతికి "మనుస్" అను వాడు మూల పురుషుడని జర్మను పురాణ గాథ లంగీకరించు చున్నవి. "మాన్" అనే ఇంగ్లీషు మాట, "మోనుష్" అనే జర్మను మాట, సంస్కృతం లోని "మనుష్య" శబ్దం అన్నీ ఒక్కటే పోలికగా ఉన్నాయి. అర్థం కూడా ఒక్కటే.

ఆంగ్లేయులు, ఎవరికైనా ఉత్సాహం కలిగేటట్లు కేకలు వేయవలె నంటే, "హూరా! హురా" (*Hurrah! Hurrah!*) అని కేకలు వేస్తారు. హిందువులలో రాజపుత్రులు యుద్ధరంగము లందు శత్రువు మీదకు సేనలను ఉరికించు నప్పుడు "హర హరా!" అని అరచేవారు- లేదా "హర! హర! మహదేవ్!" అని శివుణ్ని స్మరిస్తూ కేకలు వేసేవారు. రాజపుత్రులు చాలా కాలము బ్రిటనులో కాపుర ముండిరి.

ఇంగ్లాండు లోనికి క్రయిస్తవమతము రాక పూర్వము అచటి బ్రిటను జాతివారికి "డ్రూయిడ్‌లు" అనే వారు కులపతులు గాను, నాయకులు గాను పురోహితులు గాను ఉండేవారు. జీవునకు మరొక జన్మ కలదని యీ డ్రూయిడ్‌లు నమ్మి యుండిరి. మరణానంతరం యీ ఆత్మ అనంతాకాశంలో లీనమై పోతుందని వారు నమ్మేరి. కనుక డ్రూయిడ్‌లు బౌద్ధ బ్రాహ్మణులై యుండ గలరని తోచు చున్నది. రాజపుత్రులు కొంతకాలం బ్రిటన్‌లో కాపుర ముండిరని చెప్ప వచ్చును.

తప్పినవి."అనిఫోన్‌లోగొంతు మాట్లాడింది.

"ఎంతమంది చనిపోయారు" అని జర్నలిస్టు అడిగాడు. జవాబు :

"మరణించినవారు 38, గాయపడ్డవారు 86, మృత కళేబరాలను ఇంకా బయటికి తీస్తున్నారు. చనిపోయిన వారిలో మూడవ తరగతి ప్రయాణీకులెక్కువమంది. మొదటి బోగీలో వారందరు చనిపోయారు" అని ఫోన్‌లో గొంతుమాట్లాడింది.

జర్నలిష్టు థాంక్స్ చెప్పి ఫోన్ బల్లమీద పెట్టగానే శాస్త్రి తని దగ్గరి కెళ్లి "క్షమించండి ఈ సమాచారము పూర్తిగా నిజం కాదు కొంతమాత్రమే సత్యం." అన్నాడు. జర్నలిష్టతనని తేరి పారజూశాడు. "మొదటి బోగీలో వాళ్లందరూ చనిపోలేదు. ఒకడు మాత్రం బ్రతికాడు. అతని పేరు రాజగోపాలరావు" అన్నాడు శాస్త్రి జర్నలిష్టు వీడెవడో పిచ్చివాడనుకొని తనకు వచ్చిన ఇన్ఫర్మేషన్‌తో పరుగెత్తాడు. శాస్త్రి ఈ సంఘటనగురించి ఆలోచిస్తూ ప్రమాదాన్ని గురించి అందరనుకునే మాటల్ని వింటూ మధ్యాహ్నం వరకూ గడిపాడు. అతనికి తనతో గూడా ప్రయాణంచేసిన తల్లి, పిల్లలూ, గెడ్డంతాత, రాజగోపాలరావు జ్ఞాపకం వచ్చారు. ప్రమాదం జరుగుతుందని తనకు ముందే తెలిసి వుండికూడా ఏమీ చేయలేకపోయానే అని విచారించాడు. అయినా తాను మాత్రం ఏమిచేయగలడు ? ప్రమాదం జరుగుతుందని హల్యార్ స్టేషన్ మాష్టరుతో చెప్పితే నమ్మతాడా ? వాళ్లు తన మాటలు లెక్కచేస్తారా ? విధి ఎలాగుంటే అలాగ జరిగి తీరుతుందని శాస్త్రి నిర్ధారించుకొని ఆకలి తీర్చుకోడం కోసం హిందూ రెస్టారెంట్‌కు బయలుదేరాడు. దారిలో ఒక దినపత్రిక కొన్నాడు. దానిమీద పెద్ద పెద్ద అక్షరాలతో ప్రమాద వివరాలన్నీ ఉన్నాయి. హల్యార్, గుల్బర్గ లమధ్యనే ప్రమాదం జరిగింది. పత్రికను మడిచిపెడుతుండగా జర్నలిస్టు అతనివద్దకు త్వరత్వరగా వచ్చాడు. "మీరు చెప్పింది నిజమే, రాజగోపాలరావనే విద్యార్థి మొదటి బోగీలో ప్రయాణిస్తూ ప్రమాదం తప్పించుకొన్నాడు. అది మీకెలా తెలిసింది ?" అన్నాడుజర్నలిష్టు.

"నాకు ముందే తెలుసు." అన్నాడు శాస్త్రిగర్వంగా.

"అయితే మీ పేరు చెప్పండి. మీజోస్య ప్రభావము, ఈసంఘటనంతా మా పేపర్‌లో వేస్తాము. మీకు దేశమంతటా పేరువస్తుంది. లక్షలు, లక్షలు గడించవచ్చు." అన్నాడు జర్నలిస్టు.

శాస్త్రి ఆలోచించాడు. ఈఘోర ప్రమాదము జరుగుతుందని తనకు ముందే తెలుసు. తాను ఎవరితో చెప్పినప్పటికీ ఈ ఏక్సిడెంట్ జరిగి తీరవలసినదే కాని ప్రజలు నమ్మతారా ? పత్రికలన్నీ తన్ను విమర్శిస్తాయి. ప్రమాదములో మరణించిన వారి బంధువులు, స్నేహితులు తాను ముందే ప్రయాణీకులను హెచ్చరించలేదని, అందుచేత అందరి చావులకు తానే కారణమని ఉత్తరాలు వ్రాస్తారు. నిజానికి తానీ ప్రమాదాన్ని తప్పించగలిగే సమర్థుడు కాడు. భగవంతుడు ఎలా విధిస్తే అలా జరిగి తీరవలసిందే.

శాస్త్రి జర్నలిష్టుతో "నా పేరు పేపరులో వేయ నక్కరలేదు. సెలవు" అని పలికి వెనుతిరిగి జనసమూహంలో కలిసిపోయాడు. ★


# అతిమూత్ర వ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే. దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ అధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స, దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు, ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు
ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రీసెర్చి లేబరేటరీ,
పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)




శ్రీమతి యన్. సింగమ్మాళ్, ఎం. ఎ.

నాగపూర్ స్త్రీల కళాశాలలో ప్రొఫెసరు, బళ్లారి వాస్తవ్యులు కీ. శే. యం. ఎ. నారాయణ అయ్యంగార్ గారి కుమార్తె. ఉన్నత విద్యాభ్యాసముకై ఈమె ఇప్పుడు అమెరికా వెళ్లియున్నది. ఇటీవల శాన్ ఫ్రాన్సిస్కోలోని హాలీవుడ్‌ను ఇతర ప్రదేశములను సందర్శించి యున్నది.


# రు 1000 బహుమానం
# లెప్రర్ క్యూర్
(రిజిష్టర్డు)

కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు గ్యారంటీ చికిత్స.

అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.

# లక్ష్మి అండ్ కో
(రిజిష్టర్డు)

H. O. వాల్తేరు. ఆర్. యస్.

బ్రాంచీలు:
2/135 బ్రాడ్వే, మదరాసు.
గాంధినగర్, విజయవాడ.
కటక్, సికింద్రాబాదు,
రాజమండ్రి etc.